ఏవియేషన్ కోర్సు చేస్తే ఉల్లాసమైన ఉద్యోగం

ఆకాశవీధిలో వీర విహారం!

ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ కోర్సులో ప్రాక్టికల్స్

...ుడూ ఇవే ఉద్యోగాలు.
సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, డాక్టర్లు,
ఉద్యోగాలు...ఇవేనా హోదాను
ద్యోగాలు? ఇంతకు మించి
ల్లిదండ్రుల ఆలోచనలు విస్తరిం
అందరూ నడిచే దారిలోనే
ప్రత్యేకత ఏముంటుంది?
సాహసానికి, అత్యున్నత
పర్యాపదంగా వున్న ఆకాశ
చూడండి. ఇందుకు మీ
ప్రత్యేకతలు ఏమీ వుండనక్కర
గతంలో కమ్యూనికేషన్ ప్రచా
రోజుల్లో 'ఇవి మనకు దక్కే
లు' కావనే ప్రచారం వుండేది.
లం మారింది. అన్ని రంగాలు
ముంగిటకు వచ్చేశాయి. కాస్త
ల, ఇంకాస్త సృజనాత్మకత గలి
రుకుదనం ఉంటే చాలు...
ధిలో వీర విహారం చేయ
గగనతలంలో ఉల్లాసమైన
మీ సొంతమవుతుంది.
త హోదా మీ వశమవుతుంది.
మీ, ఇలాంటి ఒట్టిమాటలు
యినా చెప్పవచ్చనే పిడివాదం
కూడా వచ్చి వుండొచ్చు. కానీ,
మీకత్యంత సమీపంలోనే
తక్కువ ఖర్చులోనే మిమ్మల్ని
గా, ఎయిర్ క్రాఫ్ట్ మెయింటె
ఇంజనీర్లుగా, ఎయిర్ హోస్టెస్
మార్చే సంస్థ గత ఎనిమిదేళ్లుగా
సేవలందిస్తూ ఉందనే విషయం
తెలుసా? జస్ట్, ఏవియేషన్
లో చేరి ప్రాక్టికల్స్‌లో గగన
విహారం చేయవచ్చు. 12
18 నెలలలో కోర్సు పూర్తవు
ఆ తరువాత ఏదొక మంచి
లైన్స్‌లో ఉద్యోగం మిమ్మల్ని
కంటూ వస్తుంది. ఎందుకంటే,
ఈ రంగానికి మంచి
వుంది. మన దేశంలోనే
ప్రపంచ వ్యాప్తంగా అనేక
లైన్ సంస్థలు ఆహ్వానం పలుకు
ఇండియన్ ఎయిర్‌లైన్స్,
ఇండియా, జెట్, సహారా
లైన్స్, హెలికాప్టర్ కార్పొరేషన్,
హన్స్, ప్లయింగ్ క్లబ్బులు..
న్నో సంస్థలు ఉద్యోగుల కోసం
చూస్తున్నాయి. మొన్నటికి
ఒక విదేశీ ఎయిర్‌లైన్స్ ఒకేఒక
దొందల మందిని ఎంపిక చేసు
టే అవసరం ఏ మేరకు ఉందో
చేసుకోవచ్చు. అంతెం దుకు,
శంలోని విమానాలను ఇప్పటికీ
మంది విదేశీయులే
నడుపుతున్నారు. అందుకే ఇప్పుడు
కమర్షియల్ పైలట్‌లకు మంచి
డిమాండ్ ఏర్పడింది. ప్రభుత్వ సరళీ
కృత ఆర్థిక విధానాల వల్ల పౌర
విమానయాన రంగంలో ఉద్యోగాలు
విస్తృతమయ్యాయి. జీతాలు వింటే
కళ్లు బైర్లు కమ్ముతాయి. నలభై వేల
నుంచి లక్షన్నర వరకు జీత భత్యాలు
ఉన్నాయి.

పైలట్ కావాలనుకుంటున్నారా?

చాలామందికి ఈ ఆశ ఉంటుంది.
కానీ, అది ఖర్చుతో కూడిన వ్యవహార
మనో, 'ఉన్న'వాళ్లకే పరిమితమనో తది
తర అపోహల్లో ఉంటారు. కానీ,
నిజానికి ఉన్నత ప్రమాణాలతో, అత్యు
న్నత స్థాయి శిక్షకులతో హైదరాబాద్
లోనే భారత ప్రభుత్వంచే గుర్తించ
బడిన ఏవియేషన్ శిక్షణా సంస్థ
ఉందనే విషయం చాలా మందికి తెలి
యదు. అవును, సికింద్రాబాద్‌లోని
వెస్ట్ మారేడ్‌పల్లిలో ఫ్లైటెక్ ఏవి
యేషన్ అకాడమీ ఉంది. ఆంధ్రప్రదే
శ్‌లో తొలి మహిళా పైలట్‌గా పేరు
పొందిన కెప్టెన్ మమత ఈ సంస్థ
వ్యవస్థాపకురాలు కావడం విశేషం.
ఎనిమిదేళ్లుగా బ్యాచ్‌కు 30 మంది
వంతున పైలట్లు, ఎఎం ఇంజనీర్లు
శిక్షణ పొందుతున్నారు. ఎఎం ఇంజ
నీరింగ్ లైసెన్స్ ఉన్నవారికి ఎయిర్
సేఫ్టీ ఆఫీసర్‌గా ఉద్యోగాలు లభి
స్తాయి. ఇక్కడ శిక్షణ పొందిన వారిలో
70 శాతానికి పైగా అత్యున్నత ఎయిర్
లైన్స్ సంస్థల్లో పైలట్లుగా ఉన్నారు.
పైలట్ ట్రైనింగ్, ఏర్‌క్రాఫ్ట్ మెయింటె
నెన్స్ ఇంజనీరింగ్ (ఎఎంఇ), ఎయిర్
హోస్టెస్ ట్రైనింగ్ సర్టిఫికెట్ కోర్సులు
ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.
ఎంపిక మాత్రం అంతర్జాజాతీయ
స్థాయిలో జరుగుతుంది. మొత్తం సీట్లు
30 మాత్రమే. సంవత్సరంలో రెండు
సార్లు అడ్మిషన్లు నిర్వహిస్తారు. జన
వరి మొదటివారంలో, జూలైలో
జరుగుతాయి. ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటె
నెన్స్ ఇంజనీరింగ్ కోర్సు కాలవ్యవధి
మూడున్నర యేళ్లు. ఈ కోర్సు పూర్తి
చేసుకున్న అభ్యర్థులకు డిజిసిఎ
లైసెన్స్‌తో పాటు సివిల్ ఏవియేషన్
ఎయిర్ క్రాఫ్ట్ నడపడానికి అనుమతి
నిచ్చే సర్టిఫికెట్ కూడా లభిస్తుంది.
ప్రవేశానికి ఎంపిసితో ఇంటర్ పూర్తి
చేసిన వారు అర్హులు. వయసు 18
యేళ్లకు తక్కువ కాకుండా ఉండాలి.
ఎయిర్ హోస్టెస్, పైలట్ కోర్సులకు
కూడా ఇంటర్ ఏ గ్రూప్‌లోనైనా పాస్
అయినవారు అర్హులు. ఏ కోర్సుకైనా
ముఖ్యమైన అర్హత మెడికల్ ఫిట్‌నెస్.
ఇక, ఫీజు విషయానికి వస్తే... ఎఎంఇ
కోర్సుకు లక్షన్నర రూపాయలు,
పైలట్లకు ఏడు లక్షల వరకు
ఖర్చవుతుంది. క్యాబిన్ క్రూ (ఎయిర్
హోస్టెస్) శిక్షణాకాలం నెల రోజులు,
20 వేల రూపాయల వరకు
ఖర్చు అవుతుంది.

ఇంత ఫీజులా?

అమ్మో! ఇంత ఫీజా అని
అనుకోకండి. దేశంలో వున్న మిగిలిన
శిక్షణా సంస్థలతో పోల్చుకుంటే అన్నిం
టికన్నా తక్కువేనని చెప్పవచ్చు. పైగా
ఇప్పుడు అన్ని బ్యాంకులు స్టూడెంట్స్
లోన్స్ సౌకర్యం కల్పించాయి. అడ్మి
షన్ పొందాక ఏ బ్యాంకుకు దరఖాస్తు
చేసుకున్నా లోన్ రూపంలో పొంద
వచ్చు. మీరు కోర్సు పూర్తి చేసి ఉద్యో
గం పొందాక వాయిదాల పద్ధతిలో
చెల్లించవచ్చు. ప్రస్తుతం ప్లయిటెక్ ఏవి
యేషన్ అకాడమీలో అడ్మిషన్లు జరుగు
తున్నాయి. జూలై నెల వరకు
సమయం ఉంది. ఆసక్తివున్న వారు
ప్లయిటెక్ ఏవియేషన్ అకాడమీ కార్యా
లయం, 102, ఎ-1, కౌసర్, రోడ్
నం.10, వెస్ట్ మారేడ్‌పల్లి, సికిం
ద్రాబాద్-26 చిరునామాలో సంప్ర
దించవచ్చు. కోఠి నుంచి పది కిలో
మీటర్ల దూరంలో బి.ఎన్.రెడ్డి నగర్
దగ్గరలో వున్న నాదర్‌గుల్ సాగర్
కాంప్లెక్స్‌లో ప్లయిట్ ఏవియేషన్
అకాడమీ శిక్షణా కేంద్రం ఉంది.
ప్రస్తుతం ఇక్కడ ఎనిమిది హెలికాప్టర్లు
ఉన్నాయి. అత్యాధునిక సాంకేతిక
ల్యాబ్‌లు ఉన్నాయి. ఈ సంస్థకు
డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేష
న్ (డి.జి.సి.ఎ.) గుర్తింపు ఉంది. అమె
రికా (ఫ్లోరిడా)లోని 'ఫోనిక్స్ ఈస్ట్ ఏవి
యేషన్' సహకారంతో ఏర్పడిన ఈ
సంస్థ ప్రైవేటు రంగంలో విదేశీ సాంకే
తిక చేయూతతో ఏర్పడిన మొదటిది.
ఇక్కడకు కేవలం మన రాష్ట్రం నుంచే
కాదు ప్రవాస భారతీయులు, ఫిలిప్పీ
న్స్‌కు చెందిన విద్యార్థులు, ఇతర దే
శస్థులు కూడా శిక్షణ పొందు
తున్నారు. కొత్త బ్యాచ్‌లో చేరాలను
కుంటే... ఒకసారి వెళ్లి చూసిరండి.
ఉజ్వల భవిష్యత్తునిచ్చే రంగంలో
చేరేందుకు మీకు స్ఫూర్తిగా ఉంటుంది.

- ప్రభాతవార్త, సిటీబ్యూరో

సాగర్ కాంప్లెక్స్‌లో ప్లయిటెక్ ఏవియేషన్ అకాడమీ శిక్షణా కేంద్రం

ఇంటర్ పూర్తి చేశాక ఎయిర్ క్రాఫ్ట్ మెయిన్‌టెన్స్ ఇంజనీరింగ్‌లో చేరాను. చాలామంది ఇంజనీరింగ్, మెడిసిన్ అనుకుంటుంటారు కానీ, అంతకు మించిన కోర్సు ఇది. ఆకాశ యానంలో విహారం చేయడం ఒక అనిర్వచనీయమైన అనుభూతి. చాలా హ్యాపీగా వుంది. పైగా అనేక ఉద్యో గావకాశాలు, ఊహించని సంపా దన. ఇంతకన్నా ఇంకేం కావాలి.

- వి.వీణ, హైదరాబాద్

ఎయిర్‌లైన్స్ ప్రారంభిస్తా!

- కెప్టెన్ మమత

వెనకబడినజిల్లా పాలమూరు. ఆ జిల్లాలో ఒక మారుమూల ఉన్న వంగూరు అనే కుగ్రామం మమత పుట్టినిల్లు. అనుకోకుండా అన్నయ్యతో ప్లయింగ్ క్లబ్‌కు వెళ్లిన ఈ లేడీ బర్డ్ ఆసక్తితో పైలట్ ట్రైనింగ్‌లో చేరి ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి మహిళా కెప్టెన్‌గా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. అంకితభావంతో పని చేస్తే గుర్తింపు అదే వస్తుంది. రిస్క్‌లేని రంగం ఇప్పుడేదైనా వుందా? అంటూ ఎందరికో స్ఫూర్తిగా నిలిచి ఎనిమిదేళ్ల క్రితం ఫ్లైటెక్ ఏవియేషన్ అకాడమీని స్థాపించారు. బ్యాచ్‌కు 30 మంది వంతున పైలట్లను తీర్చిదిద్దుతున్న కెప్టెన్ మమత ఏమంటున్నారో చూడండి...

- దేశంలోని అనేక ప్లయింగ్ క్లబ్బుల్లో ఒకటి రెండు ఎయిర్ క్రాఫ్ట్‌లే వుంటాయి. దీంతో శిక్షణ కోసం చేరిన వాళ్లు కోర్సు పూర్తి చేసేందుకు కనీసం ఆరేళ్లు పడుతోంది. అలా సుదీర్ఘ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారిలో నేనూ ఉన్నాను. నేను పడిన కష్టం మరొకరు పడకూడదనే సదుద్దేశంతో ఈ సంస్థ నెలకొల్పాలని నిర్ణయించుకున్నాను. ఎనిమిది ఎయిర్ క్రాఫ్ట్‌లు అందుబాటులో ఉంచాను. మా సంస్థలో పైలట్ అభ్యర్థులు 12 నుంచి 18 నెలల్లో పూర్తి చేసుకోగలుగుతున్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ గుర్తింపు ఉంది. స్త్రీ పురుషులకు వేరు వేరుగా మంచి సౌకర్యాలతో హాస్టల్‌ను ఏర్పాటు చేశాం. వర్క్‌షాప్‌లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి. సుశిక్షితులైన అనుభవజ్ఞులైన అధ్యాపకులు, కెప్టెన్లు ఉన్నారు. 70 మంది వరకు సిబ్బంది పని చేస్తున్నారు. ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ కోర్సుకు అవసరమైన మల్టీ ఇంజన్ విమానం (డి.సి.3) మా దగ్గర ఉంది. దేశంలో ఏ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లోనూ ఇలాంటి విమానం లేదు. దేశంలో ఉన్న ప్రైవేట్ పైలట్ శిక్షణా కేంద్రాల్లో మా సంస్థ నాలుగోది. దక్షిణ భారతదేశంలో రెండోది. ఓపెన్ స్కై పాలసీ విధానం 1992లో ప్రవేశపెట్టినప్పుడు అందరూ ప్రోత్సాహాన్ని అందించడంతో 1996లో ఈ సంస్థను స్థాపించాను. మహిళా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులూ ఉండవు. ఇంకా చెప్పాలంటే లేడీస్‌కు ఇది కంఫర్టబుల్ జాబ్. రోజుకు నాలుగు గంటల కన్నా ఎక్కువ పని భారమే ఉండదు. పైగా ఆకాశంలో విహంగంలా విహారం చేయవచ్చు. కోర్సులకు అయ్యే ఖర్చు ఎక్కువే అయినప్పటికీ ఆ తరువాత ఆదాయం అనూహ్యంగా ఉంటుంది. భవిష్యత్తులో ఎయిర్‌లైన్స్ స్థాపించాలనే ఆలోచన వుంది. బహుశా ఒకటిన్నర సంవత్సరంలో ఆచరణలోకి వస్తుందనుకుంటున్నాను.



క్యాబిన్ క్రూ శిక్షణ